# అవగాహనా లోపంతో ట్రాఫికర్..

-ట్రాఫిక్ డైవర్షన్ చేసినపుడు ప్రత్యామ్నాయ మార్గాలను చూపించాల్సిన బాధ్యత పోలీసులకు లేదా?
-రోడ్లు మూసేశాం..మీ చావు మీరు చావండి అని చేతులెత్తేస్తున్న ట్రాఫిక్ పోలీసులు
-గంటల తరబడి ట్రాఫిక్ నరకంలో చిక్కుకుని విలవిల్లాడుతున్న వాహనదారులు



**పంజగుట్ట, అక్టోబర్ 11 (ప్రభాతవార్త):** నగరంలో ఏ చిన్న ప్రమాదం జరిగినా, లేక చిన్న పాటిటి వర్షం కురిసినా నగర రోడ్లపై వాహనాలు బారులు తీరి చీమల్లా కదులుతుండడం మనం నిత్యం చూస్తున్న దృశ్యాలే. ఈ విధంగా బాధపడుతూ వాహనంతో బంపర్ టూ బంపర్ పోతూ నగర ట్రాఫిక్‌ను ఛేధించుకుంటూ వాహనదారులు ప్రతిరోజూ రోడ్లపై యుద్ధమే చేస్తున్నారంటే అతిశయోక్తి కాదు. మామూలు సమయాలలో పరిస్థితి ఈ విధంగా ఉంటే ఆయా ప్రాంతాలలో ఏదైనా కార్యక్రమం ఉన్నపుడు వాహనదారుడు మరీ కుదేలుడైపోతున్నాడు. నగరంలో ప్రధాన కార్యక్రమాలు జరిగే సందర్భంలో ఆ ప్రాంతంలో ట్రాఫిక్ డైవర్షన్స్ అంటూ నగర ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు పెడుతూ ఉంటారు. అయితే ఆంక్షలు పెట్టడం వరకు బాగనే ఉన్నా ఆంక్షల సమయంలో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను పోలీసులు సరిగా చూపలేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రకటించిన ప్రత్యామ్నాయ మార్గాలలో ట్రాఫిక్ ఎలా ఉంది..దానిని క్రమబద్ధీకరించాల్సిన బాధ్యత మనకు లేదా అనే విషయం ట్రాఫిక్ పోలీసులు మరచిపోతున్నటున్నదని పలువురు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదాహరణకు గురువారం సాయంత్రం ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాలలో బతుకమ్మ పండుగ సందర్భంగా కార్యక్రమం ఉన్నందున ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ పోలీసులు నిషేధాజ్ఞలు విధించారు. అసలే విపరీమైన రద్దీతో ఎపుడూ వాహనాలు సంచరించే ప్రాంతమంది. అలాంటి చోట ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించవలసిన బాధ్యత ట్రాఫిక్ పోలీసులపై ఎంతైనా ఉంది. అయితే ప్రత్యామ్నాయంగా డీబీఆర్ మిల్స్ వైపు నుండి చిన్నపాటి రహదారిలో వాహనాలను మళ్ళించడం జరిగింది. అసలే విపరీతమైన ట్రాఫిక్..పైగా ఇరుకు రోడ్డు ఉండడంతో వాహనదారులు గురువారం సాయంత్రం నరకం చూశారు. ఆఫీసు పనివేళలు ముగించుకుని ఇళ్ళకు వెళ్ళేవారికి ఆ కాస్త దూరం ప్రయాణించడానికే గంటకు పైగా సమయం పట్టింది. డీబీఆర్ మిల్స్ నుండి ఇందిరాపార్క్ వెనుకవైపు రహదారి పూర్తి వాహనాలతో కిక్కిరిసిపోయింది. ఇక లోయర్ ట్యాంక్ బండ్ నుండి వెళ్ళే వాహనదారులు కూడా మళ్ళీ కట్టమైసమ్మ గుడి దగ్గర కొందరు ఆటోలను నిలపడంతో మళ్ళీ వెనుదిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ఆ ప్రాంతమంతా ట్రాఫిక్ అస్తవ్యస్థంగా మారిపోయింది. వాహనదారులు ఇంత ఇబ్బంది పడుతున్నా ట్రాఫిక్ పోలీసులు అక్కడక్కడ నిల్చుని చిద్విలాసంతో చూస్తున్నారు తప్ప ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించే ప్రయత్నం చేయలేదని ఓ వాహనదారుడు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ట్యాంక్‌బండ్ ప్రాంతంలో జరిగిన కార్యక్రమం విషయంలో వాహనదారులు పడిన ఇబ్బందులు ఒక ఉదాహరణ మాత్రమే. నగర వ్యాప్తంగా ఇలాంటి సంఘటనలు తరచగా జరుగుతూనే ఉన్నాయని వాహనదారులు అంటున్నారు..

ప్రధాన రహదారులలో ట్రాఫిక్ ఆంక్షలు విధించే సందర్భంలో ప్రత్యామ్నాయ రహదారులలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన సిబ్బందిని అక్కడ ఏర్పాటు చేసి వాహనాలు సాఫీగా చూడాల్సిన బాధ్యత స్థానిక ట్రాఫిక్ పోలీసులపై ఉందని లిబర్టీకి చెందిన వ్యాపారి సంజయ్‌జైన్ వ్యాఖ్యానించారు. పెద్ద పెద్ద కార్యక్రమాలు జరిగే సందర్భంగా తప్పనిసరిగా ఆ ప్రాంతంలో ట్రాఫిక్‌ను డైవర్ట్ చేయడం సహజమే అయినా ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిపెట్టకపోవడం వల్లనే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ట్రాఫిక్ డైవర్షన్స్ విషయాలలో ఒక్కసారిగా ప్రత్యామ్నాయ మార్గాలలో వాహనాలు పోవడం కొంత ఇబ్బందిగా ఉంటున్నా పోలీసులు తాత్కాలిక డైవర్షన్స్ ఏర్పాటు చేయడంతో పాటు అక్కడ రోడ్లపై వ్యాపారాలు కొంతమేర తొలగించడం, చిన్న చిన్న బ్యారికేడ్లను తాత్కాలికంగా తొలగించడం లాంటి చర్యలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని ఖైరతాబాద్‌లో వ్యాపారం చేసుకునే రాములు అభిప్రాయపడ్డారు. ఏది ఏమైనా సిటీ ట్రాఫిక్ బాస్ ఈ విషయంలో తగిన చర్యలు తీసుకుని స్థానిక ట్రాఫిక్ పోలీసులకు దిశానిర్దేశం చేయయవలసిన అవసరం ఎంతైనా ఉంది. లేకుంటే అసలే సిటీ రోడ్లపై ట్రాఫిక్ పద్మవ్యూహంలో చిక్కుకుని విలవిల్లాడుతన్న సగటు వాహనదారుడికి ఇలాంటి ట్రాఫిక్ డైవర్షన్స్ వల్ల పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్లుగా అనుభూతి మాత్రమే మిగులుతుంది.



హైదరాబాద్ వార్త

# ఊరెళ్తున్నారా..ఇల్లు జాగ్రత్త!

-నగలు, విలువైన వస్తువులు,లాకర్లలో ఉంచాలంటున్న పోలీసులు
-ఇప్పటికే నగరంలోకి దొంగల ముఠాలు!-సమాచారం ఇస్తే గస్తీ ముమ్మరం
-అనుమానం వస్తే డయల్ 100కు ఫోన్ చేయాలి



**హైదరాబాద్, అక్టోబరు 11 ప్రభాతవార్త**
దసర పండుగ వచ్చిందంటే చాలు..ఇప్పటికే దొంగల ముఠాల కళ్లన్నీ హైదరాబాద్‌పైనే ఉంటాయి. దసరా, బతుకమ్మ వేడుకలను పురస్కరించుకుని ఊరికి వెళ్తున్న వారు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. పండుగ సెలవులతో చాలా మంది ప్రయాణాలు చేస్తారని, ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారని అంటున్నారు. దసరా పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టినా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామని పోలీసులు పేర్కొంటున్నారు.

## దసరాకి ఊరెళ్లే వారికి పోలీసులు సూచనలు..

- రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్‌లో పోలీసులు నిఘానేత్రం కింద ప్రజలు, కార్పొరేట్ కంపెనీల సిఎస్ఆర్ సహకారంతో ఇప్పటికే సిసిటీవీలను ఇన్‌స్టాల్ చేశారు. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను ఛేదించారు. ప్రజలు తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలు, షాపింగ్ మాళ్లలో సిసి కెమెరాలు అమర్చుకోవాలి
-విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు.
-ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు.
-బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు. తమతోపాటే తీసుకెళ్లాలి.
-ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి.
-గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉండాలి.
-ఎక్కువ రోజులు విహారయాత్రల్లో ఉంటే పేపర్, పాల వారిని రావద్దని చెప్పాలి.
-పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి.
-విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు.
-విలువైన వస్తువుల సమాచారాన్ని ఇతరులకు చెప్పకూడదు.
-ఆరుబయట వాహనాలకు హాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ వేయాలి. వాచ్‌మెన్, సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.
-ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లెవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి.
-టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలి.
-బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు.
-ఇంటి డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం.
-స్మార్టు ఫోన్ ద్వారా మానిటరింగ్ చేసుకునే విధంగా టెక్నాలజీ ఉపయోగించుకోవాలి.
-హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్, ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది. ఇంటికి సంబంధించిన నాణ్యమైన సిసిటీవిలు (షాయోమీ వంటి కంపెనీలు తక్కువ ధరకే) ఆన్లైన్, మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. హోమ్ సెక్యూరిటీ సర్వెలెన్స్‌కు ఇవి ఎంతో ఉపయుక్తం.
-రూ.కోట్లు ఖర్చు చేసిన ఖరీదైన ఇళ్లను నిర్మించుకున్న వారు తాళం విషయంలో విఫలమవుతుంటారు. అలా కాకుండా ఇంటికి సెంట్రల్ లాకింగ్‌తోపాటు అలారం సిస్టం ఏర్పాటు చేసుకోవాలి.
-ఇంటి భద్రతాపరంగా ఇంటికి దృఢమైన, నాణ్యమైన తలుపులతో పాటు హై ఎండ్ గోద్రెజ్ హై సెక్యూరిటీ లాక్ సిస్టంని వాడడం మంచిది.
-తాళం వేయడం కంటే గోద్రెజ్ డోర్ లాక్ చేయడం వల్ల ఇంట్లో మనుషులు ఉన్నారా?లేరా? అనేది తెలియదు.
-సొంత ఇల్లు అయినట్లయితే ఇంటి ప్రధాన ద్వారానికి గ్రిల్స్ అమర్చుకోవడం ద్వారా రెండంచెల భద్రతనిస్తుంది.
-ఇంట్లో, ఇంటి బయట మోషన్ సెన్సర్లను ఉపయోగించడం మంచిది. ఇంటి బయట మోషన్ సెన్సర్ లైట్లను ఉపయోగించండి. ఇవి చీకటి ఉన్నప్పుడు మాత్రమే పని చేస్తాయి. సెన్సార్ల పరిసరాల్లో ఏదైనా కదలిక గుర్తించగానే లైట్ వెలుగుతుంది.
-సాధారణంగా సరైన భద్రతా ప్రమాణాలు పాటించని ఇండ్లు, చీకటి ప్రదేశం, పాత గ్రిల్స్, బలహీనమైన తాళాలు ఉన్న ఇండ్లలో దొంగలు పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి. కొత్త వ్యక్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలి.
-ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలి. పోలీసుస్టేషన్ నెంబర్, వీధుల్లో వచ్చే బీట్ కానిస్టేబుల్ నెంబర్ దగ్గర పెట్టుకోవాలి. ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభం.
-అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి, పోలీసులకు సమాచారం ఇవ్వాలి.
-ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలి.
-నమ్మకమైన సెక్యూరిటీ గార్డులను, వాచ్ మెన్‌ను నియమించుకోవాలి.
-కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్‌మెన్లను, సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి.
-రాత్రి సమయంలో కొత్తవారు ఎవరైనా వచ్చినా వారి వివరాలు తెలుసుకొని రిజిస్ట్రర్‌లో నమోదు చేసుకోవడం మంచిదని అపార్టుమెంట్ వాచ్‌మెన్‌లకు తెలపాలి.
-ఎప్పుడు కూడా స్థానిక పోలీసు స్టేషన్ నెంబర్ దగ్గరుంచుకోవడం మంచిది.
-దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తారు.
-కాలనీలో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా కమిటీలను నిర్వహించుకోవాలి. ఈ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై 100 దయల్‌కు సమాచారం ఇవ్వాలి.

# ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన దేశంగా ఎదుగుతోంది

## -కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



బాగ్‌లింగంపల్లి చౌరస్తాలో బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపి డాక్టర్ కె.లక్ష్మణ్ తదితరులు

**చిక్కడపల్లి, అక్టోబరు 11 ప్రభాతవార్త:** భారతదేశం ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన దేశంగా ఎదుగుతోందని కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి బాగ్‌లింగంపల్లి చౌరస్తాలో బతుకమ్మ సంబురాలు కార్యక్రమం అక్షరస్ఫూర్తి, బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోశాలతో వర్ధిల్లాలని అన్నారు. ప్రజలందరు అన్ని రంగాల్లో ముందుకు సాగి, అనుకున్న లక్షాన్ని సాధించే దిశలో ముందుకు సాగాలన్నారు. ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలో అగ్రరాజ్యాల సరసన చేరుకునే స్థాయికి చేరుకుందని, అందుకు కారణం ప్రధానమంత్రి మోదీ కృషి వల్లే సాధ్యమైందన్నారు. నవరాత్రుల్లో ప్రజల కష్టాలు అన్ని తొలగిపోయి అందరు సుఖశాంతులతో ఉండాలన్నారు. రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ పూల పండుగ అని, తెలంగాణ రాష్ట్రంలో మహిళలందరు ఎంతో ఆధ్యాత్మిక వాతావరణంలో జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు, బిజెవైఎం పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు, బిజెపి మహబూబ్‌నగర్ ఇంచార్జ్ గుండగౌని భరత్‌గౌడ్, రామ్‌నగర్, కవాడీగూడ కార్పొరేటర్లు చారి, రచనశ్రీ, బిజెపి రాష్ట్ర నాయకులు కిరణ్‌కుమార్, జైపాల్‌రెడ్డి, కలకోట అరుణ్ కుమార్, గోక మంగళ, జక్కు శ్రీనివాస్, గాంధీ నగర్ బిజెపి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రత్నా సాయిచంద్, ఆకుల సురేందర్, రఘువీర్, రాచం శెట్టి వాసు, గడ్డం నవీన్, గడ్డం సతీష్ పాల్గొన్నారు.

## శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో శ్రీమహిషాసురమర్ధినీదేవి అలంకారం



శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మవారి ఆలయంలో శ్రీమహిషాసుర మర్ధినీదేవి అలంకారం.

**బేగంపేట అక్టోబరు 11,ప్రభాతవార్త**
దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో శుక్రవారం మహిషాసుర మర్ధినీదేవి అలంకారంలో అమ్మ వారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా జంట నగరాల పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అమ్మ వారిని దర్శించుకునేందుకు ఆలయానికి పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. అమ్మ వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఆలయ ఈ ఓ గుత్తా మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పటిష్టమైన ముందస్తు ఏర్పాట్లు చేసారు. శుక్రవారం కూడా కావడంతో శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మవారి ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తారు. ఆలయాన్ని రంగు రంగుల పూలు, రక రకాలైన విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేసారు.

## దీపావళి బాంబుల విక్రేతలు నిబంధనలు పాటించాలి

**అతిక్రమిస్తే సిటీ పోలీస్ యాక్ట్ ప్రకారం చర్యలు : సిటి సిపి సివి ఆనంద్**

**పంజగుట్ట, అక్టోబర్ 11 (ప్రభాతవార్త):** హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనరేట్ పరిధిలో తాత్కాలిక ప్రాతిపదికన పేలుడు పదార్థాలను( దీపావళి పండుగ సందర్భంగా ఫైర్ క్రాకర్స్) కలిగి ఉండాలనుకునే వారు, విక్రయించాలనుకునే వారు తప్పని సరిగా లైసెన్స్ తీసుకోవాలని నగర పోలీసు కమీషనర్ సివి ఆనంద్ ఒక ప్రకటనలో కోరారు. ధరఖాస్తుదారుడికి పేలుడు పదార్థాల చట్టం ప్రకారం లైసెన్స్ జారీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. సంబంధిత పోలీసు ఉన్నతాధికారి జారీ చేసిన నపిబంధనలకు లోబడి వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుకోవాలని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ధరఖాస్తుదారులు 11 వ తేదీనుండి 26 వ తేదీ వరకు ధరఖాస్తు చేసుకోవచ్చన్నారు. తర్వాత సమర్పించిన ధరఖాస్తులు అనుమతించబడవన్నారు. ధరఖాస్తు ఫారమ్‌తో పాటు డివిజనల్ ఫైర్ ఆఫీసర్ నుండి ఎన్‌వోసీ, ప్రభుత్వం విషయంలో జీహెచ్‌ఎంసీ అధికారులు జారీ చేసిన భూమి అనుమతి, ప్రైవేటు భూమి విషయంలో యజమాని నుండి ఎన్‌వోసీ ఒప్పంద పత్రం, పక్కా నిర్మాణంలో ఉన్న ఒకే దుకాణం విషయంలో పొరుగువారి నుండి అనుమతి, దుకాణ: యొక్క బ్లూ ప్రింట్ కాపీ, లైసెన్స్ ఫీజు 600 చెల్లించాలని ఆయన కోరారు. ధరఖాస్తుదారుడు ఏ పత్రం సమర్పించకపోయినా ధరఖాస్తులు తిరస్కరించబడతాయని ఆయన వివరించారు...

## బంగారు మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న నగర పోలీస్ కమిషనర్



బంగారు మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న నగర కమిషనర్ సీవీ ఆనంద్

**సికింద్రాబాద్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** దేవి నవరాత్రులను పురస్కరించుకొని పార్సిగుట్ట మధురానగర్ కాలనీలోని శ్రీ బంగారు మైసమ్మ ఆమ్మవారిని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ గుర్రం పవన్‌కుమార్ గౌడ్ అమ్మవారి ప్రసాదాలను కమిషనర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సీవీ ఆనంద్ భక్తులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.





దసరా సందర్భంగా నగరవాసులు స్వగ్రామాలకు తరలివెళ్లడంతో నగరంలో రోడ్లు నిర్మానుష్యంగా మారిన దృశ్యం

## మహిషాసురమర్ధినిదేవిగా అమ్మవారు



శ్రీ మహిషాసురమర్ధినిదేవి అలంకారంలో దర్శనమిస్తున్న అమ్మవారు

**నాంపల్లి, అక్టోబరు 11 ప్రభాతవార్త :** అంగరంగ వైభవంగా జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా నేటి 9వ రోజు శుక్రవారం పార్వతీ అమ్మవారు శ్రీ మహిషాసురమర్ధినిదేవి అలంకారంతో భక్తులకు దర్శన భాగ్యంతో నేత్రపర్వం కావించి ఆధ్యాత్మిక లోకంలో విహరింపజేశారు. తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ నిర్వహణలో గాంధీనగర్ ఎస్‌బిహెచ్ కాలనీ వద్దనున్న శ్రీ సంగమేశ్వర, శ్రీ వేంకటేశ్వరస్వామివార్ల దేవాలయంలో అమ్మవారికి రోజూవారీ పూజల్లో ఆలయ అర్చకస్వాములు ఎం.చంద్రశేఖరశర్మ-ప్రధాన అర్చకులు; కె.ప్రవీణ్ కుమార్- పరిచారిక; కె.మురళీ కృష్ణమాచారి; టి.చంద్రశేఖర్ తదితరులు ఉదయం 5గంటల నుండి అమ్మవారి అభిషేకము; ఉదయం 9గంటలకు అమ్మవారి అలంకార దర్శనము; మధ్యాహ్నం 12గంటలకు మంగళహారతి, మంత్రపుష్పము, తీర్థప్రసాద వితరణ; రాత్రి 6.30గంటల నుండి శ్రీ లలితా సహస్రనామార్చన, మంగళహారతి తీర్థప్రసాద వితరణ కావించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి పి.లక్ష్మారెడ్డి తెలిపారు. అమ్మవారి దివ్యాలంకరణలో భాగంగా 12 శనివారం ఆఖరిరోజు విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరిదేవి అలంకారంలో భక్తులకు దర్శనం, ఉదయం 9గంటలకు మహాపూర్ణాహుతి, తీర్థప్రసాదాల వితరణ; రాత్రి 6 నుండి శమీపూజ ఇత్యాది కార్యక్రమాలుంటాయని వివరించారు.

### ఉప్పల్‌లో భారత్, బంగ్లాదేశ్ క్రికెట్ మ్యాచ్‌కు స్టేడియం ముస్తాబు

**ఉప్పల్, అక్టోబరు 11 ప్రభాతవార్త :** ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో శనివారం జరిగే భారత్, బంగ్లాదేశ్ టి-20 మ్యాచ్‌కు సర్వంగా సుందరంగా ముస్తాబు చేశారు. స్టేడియంకు వెళ్లే అన్ని రహదారుల వెంట ప్రత్యేకంగా తీర్చిదిద్దుతున్నారు. స్టేడియం సమీపంలోని గోడలపై క్రీడాకారుల చిత్రాలను ముద్రించారు. భారత్, బంగ్లాదేశ్ మ్యాచ్ సందర్భంగా స్టేడియంలో శుక్రవారం భారత్, బంగ్లాదేశ్ క్రీడాకారులు ప్రాక్టీస్ చేశారు. రాచకొండ సిపి సుధీర్‌బాబు, డిసిపి పద్మజారెడ్డి, ఎసిపి చక్రపాణి, సిఐ ఎలక్షన్‌రెడ్డి తదితరులు స్టేడియంలో బందోబస్తు పరిశీలిస్తున్నారు. స్టేడియంకు వచ్చే అన్ని రహదారులను పోలీసులు తమ అధీనంలోకి తీసుకున్నారు. స్టేడియంలోకి కేవలం పాసులు ఉన్న వారిని మాత్రమే అనుమతిస్తున్నారు. మ్యాచ్ సందర్భంగా స్టేడియం పరిసరాలలో నిబంధనలు విధించినట్లు పోలీసులు తెలిపారు.




## ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి


ఓపెన్ జిమ్‌ను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**సికింద్రాబాద్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** సీతాఫల్‌మండి డివిజన్‌లోని బీదలబస్తీలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నిధులతో ఏర్పాటైన ఓపెన్ జిమ్‌ను గురువారం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అహ్లాదకరమైన వాతావరణంలో ఆరోగ్యం, ఫిజికల్‌గా దృడంగా ఎదగాలనే లక్ష్యంతోనే జిమ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గంలో చాలాచోట్ల ఇలాంటి జిమ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్యాంసుందర్ గౌడ్, మేకల సారంగపాణి, కృష్ణమూర్తి, రవిప్రసాద్ గౌడ్, భాస్కర్‌గిరి పాల్గొన్నారు.

## శ్రీభూలక్ష్మీదేవి అమ్మ వారి ఆలయంలో మహిషాసురమర్ధినీదేవి అలంకారం


శ్రీభూలక్ష్మీదేవి అమ్మ వారి ఆలయంలో శ్రీమహిషాసుర మర్ధినీదేవి అలంకారం.

**బేగంపేట అక్టోబరు 11,ప్రభాతవార్త**
దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం బేగంపేట ప్రకాశం నగర్ శ్రీభూలక్ష్మీదేవి అమ్మ వారి ఆలయంలో శ్రీమహిషాసుర మర్ధినీదేవి అలంకారంలో అమ్మ వారు భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా అమ్మ వారిని దర్శించుకునేందుకు ఆలయానికి భక్తులు పోటెత్తారు.ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ నిర్మాణ దాత విశాల్ సుధాం,ఈ ఓ విఠలయ్యల ఆధ్వర్యంలో పటిష్టమైన ఏర్పాట్లు చేసారు.ఈ సందర్భంగా అమ్మ వారికి ప్రత్యేక పంచభూత పరిద్రోదక కుంకుమ మహాభిషేకం చేసారు.ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్ధ ప్రసాదాల వితరణ చేసారు.

## కస్తూర్బానగర్‌లో దుర్గామాత పూజలో తలసాని


కస్తూర్బా నగర్‌లో నిర్వహించిన దుర్గామాత పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని.

**బేగంపేట అక్టోబరు 11,ప్రభాతవార్త**
దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ రాంగోపాల్‌పేట డివిజన్ కస్తూర్బానగర్‌లో నిర్వహించిన దుర్గామాత పూజలో పాల్గొన్నారు.పూజల అనంతరం నిర్వహకులు ఎమ్మెల్యే తలసానిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షుడు కోటేశ్వర్ గౌడ్,బలరాం,కోటి,గౌరి,శ్రీలక్ష్మీ,సుహాసిని,నళిణి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ పోచమ్మ దేవాలయంలో అన్నప్రసాద వితరణ


భక్తులకు అన్న ప్రసాదాన్ని అందిస్తున్న వనం శ్రీనివాస్

**సంజీవరెడ్డినగర్, అక్టోబర్ 11, ప్రభాతవార్త**
శ్రీదేవి దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ దుర్గా కన్వెన్షన్ ప్రొప్రైటర్ వనం శ్రీనివాస్ ఆధ్వరనయంలో దుర్గాపూజా అనంతరం అన్నప్రసాద వితరణ శుక్రవారం బల్కపేట్ ఎల్లమ్మ పోచమ్మ దేవాలయంకు విచ్చేసిన భక్తులకు ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎం.హనుమంతరావు, పోతరాజు కుమార్, మోత్కుపల్లి రమేష్, కొత్తపల్లి రాముగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహర్నవమి సందర్భంగా చండీహోమం

### పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ దంపతులు


చండీ హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**హైదరాబాద్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:** దసరా ఉత్సవాలలో భాగంగా మహర్నవమిని పురస్కరించుకుని చండీ హోమం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం న్యూనల్లకుంట మదర్ డైరీ పార్క్‌లో బి.రవి శాస్త్రి మరియు రాజేంద్రప్రసాద్‌ల సంయుక్త ఆధ్వర్యంలో చండీ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సతీమణి కాలేరు పద్మతో కలసి పాల్గొని పూజలు నిర్వహించారు.


నల్లకుంటలోని శ్రీ శృంగేరి శంకర మఠంలో ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీశారదాంబ అమ్మావారు

# ఇక్కడి కార్మికుల తరువాత ఇతరులకు కేటాయించండి

### -సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్

**జగద్గిరిగుట్ట, అక్టోబర్ 11, ప్రభాతవార్త**
జగద్గిరిగుట్ట అడ్డా వద్ద భవన నిర్మాణ కార్మికులు ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్‌లు విచ్చేసి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగద్గిరిగుట్ట భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గత 40 సంవత్సరాలుగా చివరి బస్‌స్టాప్ వద్ద అడ్డా ఏర్పాటు చేసుకొని పని చేస్తుంటే జనాభా పెరగడం, వాహనల రద్దీ పెరగడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు, యాక్సిడెంట్‌లు జరిగి మరణాలు కూడా సంభవించి మృతి చెందిన సంఘటనలు దృష్టిలో పెట్టుకుని 2 సంవత్సరాల క్రితం హెచ్‌ఎంటి ఖాళీ స్థలంలో అడ్డగా ఏర్పర్చుకుని పని చేస్తున్నారని, ఈ విషయాన్ని లేబర్ ఆఫీస్‌లో, అదేవిధంగా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాలు ఇవ్వగా 2 నెలల క్రితం గాజులరామారం ఆర్ఐ వచ్చి సర్వే జరిపి పరిశీలించడం కూడా జరిగిందన్నారు. కానీ నేడు ఆకస్మాత్తుగా ఈ స్థలాన్ని అమల బ్లూ క్రాస్ సొసైటీకి కేటాయించమని, అడ్డా నాయకులను కానీ, ఎవ్వరికీ చెప్పకుండా ఇక్కడున్న జాతీయ జండాను, కార్మిక జండాను తొలగించి స్థలాన్ని చదును చెయ్యడం దారుణమని, భవన నిర్మాణ కార్మికులకు స్థలం కేటాయించి తరువాత ఇతరులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. స్థలం కేటాయించకుండా అధికారులు నిరంకుశంగా వ్యవహరిస్తే తీవ్ర ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, హరినాథ్, దుర్గయ్య, బాబు, రవి, రాము, సామేల్, యాదగిరి, సోమయ్య, వెంకన్న, చంద్రయ్య, సైదులు, కరుణాకర్, అంజి, మధు తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న కార్మికులు, సిపిఐ నాయకులు

# తెలుగువారు గర్వించదగ్గ సంగీత దర్శకులలో ఒకరు సాలూరి రాజేశ్వరరావు

### -మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలచారి, జస్టిస్ చంద్రకుమార్

**చిక్కడపల్లి, అక్టోబరు 11 ప్రభాతవార్త:**
మహాత్ములను, మహానుభావులను విశేషంగా కృషిచేసిన, సమాజహితం కోసం పాటుపడ్డ వారిని గుర్తు చేసుకోవడం మంచి సంప్రదాయం అని మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి, విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జిస్టిస్ జి.చంద్రకుమార్ అన్నారు. శుక్రవారం రాత్రి రసమయి సంస్థ ఆధ్వర్యంలో రఘుపతివెంకయ్య అవార్డుగ్రహీత డాక్టర్ సాలూరి రాజేశ్వరరావు 102వ జయంతి మహోత్సవం సందర్భంగా 'సాలూరి సంగీత పురస్కారాల' ప్రదానోత్సవ కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వాహక సంస్థ అధినేత, ప్రముఖ కవి డాక్టర్ ఎంకె.రాము ఆధ్వర్యంలో జరిగింది. సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి, జస్టిస్ బి.చంద్రకుమార్ హాజరై ప్రసంగించారు. తెలుగు సినీరంగంలో సుమారు ఐదు దశాబ్దాలపాటు మధురమైన గీతాలను అందించిన గొప్పవ్యక్తి సాలూరి రాజేశ్వరరావు అని అన్నారు. తెలుగువారు గర్వించదగ్గ సంగీత దర్శకులలో ఒకరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంగీత దర్శకులు సాలూరి వాసూరావు తదితరులు పాల్గొన్నారు. సాలూరి సంగీత పురస్కారాలను కొప్పుల ప్రవీణ్, చింతలపాటి మూర్తి, శ్రీలం రమణ, సౌమ్య వారణాసి, హిమబిందు తదితరులకు అందించి గౌరవించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాలూరి వాసూరావు స్వరపరిచిన 'ఆపాత మధురమైన ఆణిముత్యాల్లాంటి గీతాల గానం' కార్యక్రమం సాలూరి వారి పురస్కార స్వీకర్తలచే అద్భుతంగా సాగింది.



'సాలూరి సంగీత పురస్కారాల' ప్రదానం చేసిన దృశ్యం

# కాంట్రాక్టర్ల సమస్యలను పరిష్కరించటానికి చర్యలు తీసుకుంటాం

### -చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ వెంకన్న

**యాకుత్‌పుర,అక్టోబరు 11 ప్రభాతవార్త :**
పాతబస్తీలోని కాంట్రాక్టర్ల సమస్యలను జిహెచ్ఎంసి కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించటానికి అన్ని విధాల కృషి చేస్తానని జిహెచ్ఎంసి చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ టి.వెంకన్న అన్నారు.పాతబస్తీ చాంద్రాయణగుట్ట నర్కిపూల్ బాగ్‌లో శుక్రవారం కాంట్రాక్టర్లతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న జోనల్ కమిషనర్ వెంకన్న మాట్లాడుతూ జోన్ పరిధిలోని ప్రభుత్వ అభివృద్ధి నిర్మాణ పనులు చేపట్టే కాంట్రాక్టుల సమస్యలను తెలుసుకునేందుకు జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి ఆదేశాలు మేరకు సమావేశాన్ని నిర్వ హించామని తెలిపారు.కాంట్రాక్టర్లు సమస్యలను జిహెచ్ఎంసి కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించటానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాంట్రాక్టర్లు వారికి కేటాయించిన అభివృద్ధి నిర్మాణాలను ఆలస్యం చేయకుండ పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో చార్మినార్ జోన్ ఎస్ఈ మహేశ్వర్‌రెడ్డి, మలక్‌పేట్, సంతోష్‌నగర్, చాంద్రాయణగుట్ట, చార్మినార్,ఫలక్‌నుమా,రాజేంద్రనగర్ సర్కిళ్ల ఈఈలు ఫీర్‌సింగ్, ఏకాంబరం, సలావుద్దీన్, హరికిశోర్, ప్రకాశం ,సరేందర్ గౌడ్ పలువురు అధికారులు పాల్గొన్నారు.

## అమ్మావారికి మాజీ ఎమ్మెల్యే పూజలు


వెంగళరావు నగర్‌లో శ్రీశ్రీ పెద్దమ్మ తల్లి యువసంకల్ప ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం వద్ద పూజల్లో పాల్గొన్న మాజీ శాసన సభ్యులు పి.విష్ణువర్ధన్‌రెడ్డి.

**యూసుఫ్‌గూడ, అక్టోబరు 12, ప్రభాతవార్త**
శ్రీశ్రీ పెద్దమ్మ తల్లిని నమ్ముకునే ప్రతి భక్తుడికి అన్ని వేళల శుభం చేకూరుతుందని జూబ్లిహిల్స్ మాజీ శాసన సభ్యులు పి.విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. దేవినవరాత్రులు సందర్భంగా వెంగళరావు నగర్‌లో శ్రీశ్రీ పెద్దమ్మ తల్లి యువసంకల్ప ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారు మండపంలో జూబ్లిహిల్స్ మాజీ శాసన సభ్యులు పి.విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా నిర్వాహకులు పి.వి.ఆర్‌ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అర్జున్, సుశీల్‌కుమార్, లియాకత్ ఆలీ, వినోద్, చందు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్ ఢీకొని వ్యక్తి మృతి..

**బేగంపేట, అక్టోబర్ 11 (ప్రభాతవార్త):**
బేగంపేట పోలీసు స్టేషన్ పరిధిలోని శ్రీకార్ ఉపకార్ జంక్షన్‌లో కరీంనగర్ డిపోకు చెందిన బస్ ఢీకొని ఓ వ్యక్తి మృతిచెందాడుపోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం మధ్యాహ్నం సమయంలోకరీంనగర్ డిపోకు చెందినార్టీసీ బస్ ఏపీ29జెడ్1796 నంబర్ కలిగిన బస్సు జేబీఎస్ నుంచచి బయలుదేరి కరీంనగర్ వెళుతుండగా స్వీకార్ ఉపకార్ జంక్షన్ వద్దకు వచ్చేసరికి వాటర్ బాటిల్స్,చిప్స్ అమ్ముకునే భరత్ మూల మలుపులో తిరుగుతున్న బస్సు వద్దకు వచ్చే ప్రయత్నం చేశాడు. మూలమలుపులో ఉన్న భరత్‌ను ఆర్టీసీబస్ ఢీకొంది. ఘటనలో భరత్‌కు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే 108కు సమాచారం ఇచ్చి గాంధీ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఘటనపై బేగంపేట పోలీసులు కేసునమోదు చేశారు. మృతుని ఆచూకీ తెలిసిన వారు బేగంపేట పోలీసు స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్ఐ జే.నాగరాజు తెలిపారు.

## దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్ట్



విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడిస్తున్న కార్ఖానా ఏసీపీ రమేష్

**కంటోన్మెంట్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** తాళం వేసి ఉన్న ఇంటిని టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడే పాత నెరస్తుడిని కార్ఖానా పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కార్ఖానా ఏసీపీ రమేష్ కథనం ప్రకారం... చంద్రాయణగుట్ట నివాసి యూసఫ్ కుమారుడు మహ్మద్ అవేజ్ అహ్మద్ (42) ఈనెల 7న ప్రియా కాలనీలో ఓ ఇంటి తాళాలు పగుల గొట్టి, జవహర్ రైల్వే కాలనిలో మరో ఇంటి తాళాలు పగుల గొట్టి రూ. 4వేల నగదు, రూ. 10లక్షల విలవచేసే బంగారు, వెండి ఆభరాణాలు దొంగిలించాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు జరిపి దొంగతనాలకు పాల్పడింది పాత నేరస్తుడిగా గుర్తించి వలపన్ని అరెస్ట్ చేశారు. అయితే నిందితుడి ఇప్పటికే పలు కేసులలో జైలు శిక్ష అనుభవించాడు. అంతేకాకుండా ఇతనిపై 107 కేసులు కొనసాగుతున్నాయి.

## కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

**హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 11, ప్రభాతవార్త :** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న 24 మందికి కళ్యాణలక్ష్మీ చెక్కులను కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్, పాలకవర్గంతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళ్యాణలక్ష్మీ పథకం పేదలకు వరంలాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు కొంకటి నళినిరవి, బోజు రమాదేవి రవీందర్, కోమటి స్వర్ణలత, పెరుక భాగ్యరెడ్డి, పున్న లావణ్యసది,మ్యాదరబోయిన వేణుయాదవ్,గోవింద రవి, శ్రీనివాస్, బొల్లి కల్పన శ్రీనివాస్,భూక్య సరోజన,మిర్యాల రమేష్,వల్లపు రాజు,బొజ్జ హరీష్,వాల సుప్రజనవీన్‌రావు, మాజీ ఎంపిపి ఆకుల వెంకట్, కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, ఎండి అయూబ్,లలిత,శ్రీలత పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు చేయూత

**అక్కన్నపేట, అక్టోబరు 11, ప్రభాతవార్త :** మండలంలోని పంతుల్‌తండా గ్రామానికి చెందిన కరంటోతు కవిత, స్వరూపలు రోడ్డు ప్రమాదంలో, విద్యుత్ షాక్‌తో భూక్య శివలాల్‌లు మృతి చెందగా విషయం తెలుసుకున్న తండాలోని ఉద్యోగస్తులు, నాయకులు వారి కుటుంబాలకు ఆర్థిక చేయూతను అందించి మానవత్వం చాటుకున్నారు. కరంటోతు కవిత, స్వరూపల కుటుంబాలకు రూ. 60 వేలతో పాటు విద్యుత్‌షాక్‌కు గురై మరణించిన శివలాల్ కుటుంబ సభ్యులకు రూ. 15 వేల ఆర్థిక సహాయం అందజేసి వారిని ఓదార్చారు. సహాయం అందించిన వారిలో భూక్య శంకర్‌నాయక్, రంగునాయక్, పురుషోత్తం నాయక్, భానోతు దూదియానాయక్, వెంకటయ్యనాయక్, శ్రీనివాస్, తిరుపతినాయక్, వాల్యా, రవి, తిరుపతి, జంపన్న, లక్ష్మన్, రాజ్‌కుమార్, రైనా, శశికుమార్, హరిలాల్, జూంలాల్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## కొత్తపల్లిలో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

**రాయపోల్, అక్టోబరు 11 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం శ్రీమహిషాసుర మర్ధిని దేవిగా దుర్గామాత దర్శనమిచ్చారు. అమ్మవారికి నీలిరంగు వస్త్రాలు, పాయసాన్ని నైవేధ్యంగా సమర్పించారు. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పంతులు శంకర్‌శర్మ, భక్తులు నామసాని స్వామి, నామసాని రాజు, కిచ్చుగారి రాజు, మంతూరి యాదిగిరి, సత్యనారాయణ, రాంరెడ్డి, నరేష్, మల్లేశం, నర్సింలు, సందీప్, ప్రకాశ్, కరుణాకర్, ప్రసాద్, బ్రహ్మచారి, సాయి, రాజు, కరుణాకర్, శివులు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**మర్కుక్, అక్టోబరు 11 (ప్రభాతవార్త):** మర్కుక్ మండలం శివారు వెంకటాపూర్ గ్రామానికి చెందిన బాలమణికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.34,500 చెక్కు మంజూరు కాగా శుక్రవారం మాజీ ఎంపిపి పాండుగౌడ్, మాజీ జెడ్పిటిసి మంగమ్మ రాంచంద్రం, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు తుమ్మల కనకయ్యలు చెక్కును బాలమణి కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెంటయ్య, మల్లేశం, కనకరాజు, యాదయ్య, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాములపర్తిలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

**మర్కుక్, అక్టోబరు 11 (ప్రభాతవార్త):** మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం దుర్గామాతను తాజా మాజీ ఎంపిపి పాండుగౌడ్, మాజీ జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రంలు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి దయతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం దుర్గామాత ఉత్సవ సేవా సమితి సభ్యులు వారిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బేతి నరేందర్‌రెడ్డి, బేతి మధుసూదన్‌రెడ్డి, ముమ్మడి దొడ్డచారి, భానుప్రకాష్‌రెడ్డి, వెంకటేష్, స్వామి, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులుగా ఎన్నికైనా గిరిజన బిడ్డలకు సన్మానం

**చౌడాపూర్ అక్టోబరు11, ప్రభాతావర్త :** చౌడపూర్ మండల పరిధిలోని భజ్యనాయక్ తండాలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎన్నికైన గిరిజన బిడ్డలకు శుక్రవారం పరిగి నియోజకవర్గ సేవాలాల్ సేవా అధ్యక్షుడు భాస్కర్ నాయక్, గోర్‌సేనాబృందం ఆధ్వర్యంలో ఘనంగా సన్మాని ంచారు. దోమ మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపా ధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న వెంకట్ ఎంఈవోగా ఎన్నిక వ్వడం జరిగింది.నూతన ఉపాధ్యాయులుగా హన్మంత్, మోహన్, అనూషలు ప్రభుత్వ ఉద్యోగం సాధించడం జరిగింది. ఈ సందర్భంగా భాస్కర్ నాయక్ మాట్లాడుతూ...మా భజ్యనాయక్ తండాలో ముగ్గురు ఉపాధ్యా య ఉద్యోగం సాధించడం గొప్ప విషయం అన్నారు.తండా యువతకు ఎంతో ఆదర్శంగా మీ వృత్తి కొనసాగాలని కోరారు. తండా పెద్దలు విస్లావత్ పాండు నాయక్, ఉపాధ్యాయ బృందం ,యువకులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా శ్రీ దుర్గా మాత పూజ


శ్రీ దుర్గా మాత పూజ కార్యక్రమంలో పాల్గొన్న వ్యాపారి వేత్త,సీనియర్ బిఆర్ఎస్ నాయకులు రాజేష్ కుమార్ అగర్వాల్

**చార్మినార్,అక్టోబరు 11 ప్రభాతవార్త :**
శ్రీ దేవి శరన్నవ రాత్రి మహోత్సలలో భాగంగా శనివారం జయ మాతా ది యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా మాత పూజ కార్యక్రమం జరిగింది.వ్యాపారి వేత్త,సీనియర్ బిఆర్ఎస్ నాయకులు రాజేష్ కుమార్ అగర్వాల్ శ్రీ దుర్గా మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఐకమత్యంతో ఉత్సవాలు జరుపుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు అజయ్, సంజయ్,కేశవ్‌తో,టీ రాజుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు


బోరబండ స్వరాజ్‌నగర్‌లో శ్రీ హరి హర క్షేత్రంలో చండి హోమంలో పాల్గొన్న ఆలయ కమిటి నిర్వాహకులు కలవల సత్యనారాయణ.

**యూసుఫ్‌గూడ, అక్టోబరు 12, ప్రభాతవార్త**
దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా బోరబండ స్వరాజ్‌నగర్‌లోని శ్రీ హరిహర క్షేత్రంలో అమ్మవారు శుక్రవారం మహిషాసుర వర్ధిని దేవి అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారిని ప్రత్యేకంగా పూజించారు. అదేవిధంగా ఆలయంలో చండీహోమం సుహాసిని పూజను ఆలయ నిర్వాహకులు కలవల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## వైభవంగా దుర్గా మాత ఉత్సవాలు


శ్రీ దుర్గా మాత ఉత్సవాలలో పాల్గొన్న భక్తులు

**మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబరు 11 ప్రభాతవార్త :** కాలీకమాన్ నేతాజి సంఘంలో ఆధ్వర్యంలో వైభవంగా శ్రీ దుర్గా మాత ఉత్సవాలు జరుగుతున్నాయి.భక్తులు భక్తి శ్రద్దలతో అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ దుర్గా మాత పూజ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు దీపాంకర్ పాల్,రమేష్ ఘూత్, అశోక్ మాజీ,గౌతం షీ,అరుణ సమంత,తపాస్,భౌమిక్ పాల్గొన్నారు.

## చార్మినార్ భాగ్యలక్ష్మీ అమ్మవారి పల్లకి శోభా యాత్ర


పాతబస్తీలో చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ అమ్మవారి పల్లకి శోభా యాత్ర

**చార్మినార్,అక్టోబరు 11 ప్రభాతవార్త :**
శ్రీ దేవి శరన్నవ రాత్రి మహోత్సవాలు సందర్భంగా శుక్రవారం చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరం కమిటి ఆధ్వర్యంలోశ్రీ భాగ్యలక్ష్మీ అమ్మ వారి పల్లకి సేవా,భవ్య శోభా యాత్ర అత్యంత వైభవంగా హైదరాబాద్ పాతబస్తీలో జరిగింది.చార్మినార్,చార్‌కమాన్,మిట్టికాషేర్,అగర్వాల్‌కళాశాల,ఘాన్సీ బజార్ తో పాటు పలు ప్రాంతాలలో శోభా యాత్ర కొనసాగిన అనంతరం తిరిగి చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరానికి చేరుకుంది.ఈ కార్యక్రమంలో మందిరం ట్రస్టీ శశికళతో పాటు పలువురు పాల్గొన్నారు.చార్మినార్ పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

## బెంగాలీ సమితి ఆధ్వర్యంలో దుర్గాపూజ

### -ముఖ్యఅతిథిగా హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



గవర్నర్ ను సత్కరిస్తున్న హైదరాబాద్ బెంగాలీ సమితి నాయకులు

**ముషీరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** హైదరాబాద్ బెంగాలీ సమితి ఆధ్వర్యంలో దుర్గాపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈనెల 8న లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో ప్రారంభం అయిన శ్రీదుర్గా పూజ -2024 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జరిగిన పూజా కార్యక్రమంకు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్‌ను సమితి నాయకులు ఘనంగా సత్కరించారు.

## పాతబస్తీలో 15న దసరా సమ్మేళనం

**యాకుత్‌పుర,అక్టోబరు 11 ప్రభాతవార్త :**
పాతనగర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీన దసరా సమ్మేళనంను నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షులు ఆకుల శ్రీ రాములు తెలిపారు.ఉప్పుగూడలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో దసరా సమ్మేళనం బ్రోచర్‌ను ఆయన సంఘం ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు.పాతబస్తీ ఉప్పుగూడ హనుమాన్ నగర్‌లోని ఎస్‌కెవి బంక్యాట్‌హాల్‌లో గురువారం సాయంత్రం ఆరు గంటలకు దసరా సమ్మేళనం జరుగుతుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిసి చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ విచ్చేయనున్నారని,గౌరవ అతిధులుగా జిహెచ్ఎంసి సౌత్ జోన్ డిఎంసి అదుముల్లా శైలజ,కాచిగూడలోని ఎం.కె.వి.వి.జి.ఫౌండర్ ట్రస్టీ డి.రాఘవేందర్, రిటైర్డ్ స్పెషల్ గ్రేడ్ మున్సిల్ కమిషనర్ పుప్పాల రవీందర్ కుమార్‌తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొంటున్నారని ఆయన తెలియజేశారు.పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి : శ్రీగణేష్



పికెట్‌లో పూజలు చేస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

**కంటోన్మెంట్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో జీవించాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. దేవీ నవరాత్రి మహోత్సవాలు, బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని పికెట్‌లో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమాత ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి : రామక్రిష్ణ



5వ వార్డుఖాకగూడలో పూజలు చేస్తున్న బోర్డు మెంబర్ రామక్రిష్ణ తదితరులు

**కంటోన్మెంట్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** దుర్గామాత ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జె. రామక్రిష్ణ తెలిపారు. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం 5వ వార్డు ఖాకగూడ హన్‌మాన్ దేవాలయం వద్ద ప్రతిష్ఠించిన దుర్గామాత మండపంలో నిర్వహించిన హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు సభ్యురాలు అనురాధ రామక్రిష్ణ, అర్చకులు హేమంత్ శర్మ, బస్తీ నాయకులు బిక్షపతి, శంకర్, బాలక్రిష్ణ, పరశరామ్ పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి : ఎమ్మెల్యే తలసాని



మెరుగైన వైద్యానికి ఎల్‌ఓసీ పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే తలసాని

**కంటోన్మెంట్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** అర్థి కపరమైన ఇబ్బందుల కారణంతో వైద్యం చేయించుకోవడంలో నిర్లక్ష్యం చేయవద్దని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తలసాని నివాసంలో మోండా డివిజన్‌కు చెందిన శారధకు మెరుగైన వైద్యానికి మంజూరైన ఎల్‌ఓసీ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చండీయాగంలో పాల్గొన్న కొలన్ తేజ్ శ్రీనివాస్‌రెడ్డి



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కొలన్ తేజ్ శ్రీనివాస్‌రెడ్డి

**నిజాంపేట్, అక్టోబర్ 11, ప్రభాతవార్త**

మహానవమి సందర్భంగా మహాపూర్ణాహుతి నిజాంపేట్ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవనం సాగించాలని ఆలయ ధర్మకర్త కొలన్ తేజ్ శ్రీనివాస్‌రెడ్డి పది రోజులుగా జరుగుతున్నటువంటి చండీయాగానికి మహా పూర్ణాహుతిని జరిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల క్షేమమే మా సంకల్పం అన్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో కొలన్ భద్రారెడ్డి, పంగా శ్రీనివాస్‌రావు, ఆలయ ప్రధమ పూజారి సత్యం పంతులు, మల్లేష్, బిర్ర చందు, దేవేందర్, ప్రేమ్ కుమార్, ప్రశాంత్‌రెడ్డి, రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సెవెన్ టెంపుల్స్‌ను దర్శించుకున్న కోట నీలిమ



అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కోట నీలిమ

**సంజీవరెడ్డి నగర్, అక్టోబర్ 11, ప్రభాతవార్త**

సనత్‌నగర్ డివిజన్ పరిధిలోని ప్రసిద్ధ సెవెన్ టెంపుల్స్‌ను శుక్రవారం కోట నీలిమ నవరాత్రి సందర్భంగా సందర్శించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రజలందరికి ఆ తల్లి దీవెనలతో ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగజేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నరేష్, అజయ్, ఐవన్‌వాజ్, శ్రీకాంత్, వేణు, రవికాంత్, కనల్, సవిత, సతీష్, అనిత, విజయ, మొహ్సిన్‌లు పాల్గొన్నారు. పియూష్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి పత్యేక పూజలు



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ కొంతం దీపిక

**కంటోన్మెంట్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:**

దేవి నవరాత్రులను పురస్కరించుకొని మోండా డివిజన్ నెహ్రూ నగర్‌లో ఏర్పాటు చేసిన దుర్గామాతను దర్శించుకుని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రత్యేక పూజలు జరిపారు. అనంతర జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. నగేష్ యాదవ్, సంతోష్‌యాదవ్, వెంకటేష్, ఉమాశంకర్, తదితరులు పాల్గొన్నారు.

**కార్పొరేటర్ ప్రత్యేక పూజలు...**

మోండా డివిజన్‌లో పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలను స్థానిక కార్పొరేటర్ కొంతం దీపిక దర్శించుకుని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిపారు. సుబ్రహ్మణ్యస్వామి, సాయిబాబా, ముత్యాలమ్మ, ఎల్లమ్మ ఆలయాలలో జరిగిన చండి హోమంలో పాల్గొన్నారు.

# మహిషాసురమర్ధినిగా మహంకాళి అమ్మవారి దర్శనం..

### మహంకాళి దేవాలయములో ఘనంగా చండీ హోమం



మహిషాసుర మర్థిని అవతారంలో మహంకాళి అమ్మవారు



చండీ హోమంలో పాల్గొన్న మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంత్‌రావు

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త**

అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం మహంకాళి అమ్మవారిని మహిషాసురమర్ధినిగా ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అంబర్‌పేట మహంకాళి దేవాలయంలో అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి చీఫ్ అడ్వైజర్ కె.దుర్గ ప్రసాద్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ కె.పద్మావతి దంపతులతో పాటు పలు జంటలు పాల్గొని చండీ హోమం ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు అమ్మవారిని దర్శించుకుని కుంకుమార్చలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంత్‌రావు పాల్గొని ప్రత్యే పూజలు నిర్వహించారు. కమిటీ ప్రతినిధులు ఆయన్ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి చీఫ్ అడ్వైజర్ కె.దుర్గ ప్రసాద్‌రెడ్డి, చైర్మన్ పంజాల జ్ఞానేశ్వర్‌గౌడ్, వైస్ చైర్మన్ గడ్డం లక్ష్మన్‌గౌడ్, అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, ఉపాధ్యక్షులు రంగంపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి బింది మల్లికార్జున్‌గౌడ్, కార్యదర్శి చెంగల్ సుధాకర్, కార్యనిర్వహణ కార్యదర్శి దోమకొండ కిషోర్, కోశాధికారి గడ్డం శ్రీధర్‌గౌడ్, ఫైనాన్స్ కమిటీ కన్వీనర్ పంజాల గిరిధర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ పుల్లా నారాయణస్వామి, కమిటి ప్రతినిధులు చింతల శ్రీనివాస్ ముదిరాజ్, శంభుల శ్రీకాంత్‌గౌడ్, లక్ష్మణ్‌యాదవ్, కోటం అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 317 జీవోతో స్థానికత కోల్పోయిన వారికి ప్రభుత్వ న్యాయం చేయాలి

-డిఎస్సీలో నియమితులైన ఉపాధ్యాయలుకు వారిస్థానాల్లో పోస్టింగ్ ఇవ్వాలి

-బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతన్న చంద్రశేఖర్‌గౌడ్, రమ తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:**

317 జీవో ద్వారా స్థానికత కోల్పోయిన ఉద్యోగ ఉపాధ్యాయులు నానా అవస్థలు పడుతూ కటుంబాలకు భార్యాపిల్లలకు ద్ద తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ ఎంతో అవస్థ పడుతున్న సంగతి తెలిసిందే. వారిని వెంటనే వారిని స్వస్థలాలకు పంపించి కొత్తగా డిఎస్సీ ద్వారా నియామకమైన ఉపాధ్యాయులకు పోస్టింగ్ ఇవ్వాలని బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.చంద్రశేఖర్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం ఎర్రమంజిల్‌లోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈడబ్లూఎస్ రిజర్వేషన్ల వల్ల బిసి ఉద్యోగులకు తమకు రావాల్సిన ఉద్యోగాలను కోల్పోతున్నారని ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను వెంటనే రద్దుచేయాలన్నారు. అలాగే ట్రెజరరీలో పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల బిల్లులు, మెడికల్ రియంబర్స్‌మెంట్ బిల్స్‌వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే గత ప్రభుత్వం చేసిన పొరపాట్లు పునరావృతం కాకుండా ఉద్యోగులకు ఫ్రెండ్లీగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని ఆశిస్తున్నామని ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలు కొనసాగిస్తే ఉద్యమ కార్యాచరణ ప్రకటించాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఈకార్యక్రమంలో అధ్యక్షులు బాలాచారి, బిసి మహిళా ఉద్యోగ సంఘం అధ్యక్షురాలు రమ, అసోసియేట్ అధ్యక్షులు రామరాజు, వైస్ ప్రెసిడెంట్ బిక్షపతి, కార్యదర్శి సాగర్ ,రవికమార్ పాల్గొన్నారు.

# ముందుగా గుర్తిస్తే అర్థ్రరైటిస్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చు

## -నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:**




విద్యార్థులతో కలిసి వాక్‌లో పాల్గొన్న నిమ్స్ డైరెక్టర్ బీరప్ప తదితరులు

ఆర్థరైటిస్ అనే వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తిస్తే సమర్థవంతమైన వైద్యాన్ని అందించి రోగిని సాధారణ స్థితికి తీసుకురావచ్చునని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప తెలిపారు. ప్రపంచ ఆర్థరైటిస్ డే సందర్భంగా జలవిహార్‌వద్ద శుక్రవారం ఇండియన్ రుమటాలజీ అసోసియేషన్ హైదరబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో అవగాహన నడక నిర్వహించారు. ఈకార్యక్రమానికి నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, నిమ్స్ రుమటాలజీ విభాగం డీన్ లీజా రాజశేఖర్ ముఖ్యఅతిథులుగా విచ్చేసి వాక్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా డాక్టర్ బీరప్ప మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రుమటాలజిస్ట్‌లు చాలా తక్కువమంది ఉన్నారని వ్యాధిని గుర్తించడంలో ఆలస్యం చేస్తున్నారని దాని వల్ల రోగులు తీవ్ర అవస్తలు పడుతున్నారన్నారు. వీరికి చేసే వైద్యం కూడా చాలా ఖరీదైన మందులతో కూడి ఉంటుందని ప్రభుత్వాలు కూడా వ్యాధితో బాధపడుతున్నవారికి అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. జన్యుపరమైన లోపాల వల్ల చాలామంది చిన్నవయస్సులోనే, యుక్తవయసులో కూడా కీళ్లవాతం రుమటైడ్ అర్థరైటిస్ వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు. వ్యాధిలక్షణాలను గుర్తించిన వెంటనే రుమటాలజిస్ట్‌లను సంప్రదించి మంచి వైద్యం తీసుకుంటే వారు త్వరగా కోలకుంటారని అన్నారు. చికిత్సలోజాప్యం చేయడంవల్ల రోగితోపాటు రోగికుటుంబ సభ్యులకు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈసందర్భంగా ఆర్థరైటిస్‌తో బాధపడుతున్న వారికి మందులను అందజేశారు. రుమటాలజికల్ వ్యాధులపట్ల చాలామందికి అవగాహన ఉండదని అన్నారు దీనిపై అవగాహన కల్పించేందుకు అసోసియేషన్లు మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్ నర్సింహులు, రుమటాలజీ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ వరప్రసాద్, సెక్రటరీ డాక్టర్ విజయ ప్రసన్న, వైద్యులు, వైద్య విద్యార్థులకు పాల్గొని రుమటాలజీ అవగాహన ప్లకార్డులు పట్టుకునివాక్‌ను నిర్వహించారు.

# కార్మికుల సంక్షేమం కోసం అవిశ్రాంత పోరాటం

### - ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు డా.జి.సంజీవరెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:**



నియామకపత్రాలు అందజేస్తున్న సంజీవరెడ్డి తదితరులు

దేశవ్యాప్తంగా శ్రామిక వర్గం ఉద్ధరణ, గౌరవ ప్రదమైన జీవితం, సంక్షేమం కోంస అవిశ్రాంతంగా పోరదుతుందని ఐఎన్‌టియుసి ఒక్కటేనని, గత77ఏళ్లుగా అనేక పోరాటాలు చేసి ప్రభుత్వాలపై ఒత్తిడితెచ్చి కార్మికుల వేతనాలు, సంక్షేమం, భద్రతపై చట్టాలను తీసుకురావడానికి కారణమైందని ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు జి.సంజీవరెడ్డి తెలిపారు. ఈమేరకు శుక్రవారం నారాయణగూడలోని ఐఎన్‌టియుసి అనుబంధ సంఘంగా జలమండలి కాంగర్ యూనియన్ ఏర్పడిందని ప్రకటించి , ఐఎన్‌టియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆర్‌డి చంద్రశేఖర్ సమక్షంలో జలమండలి కాంగర్ యూనియన్ అధ్యక్షులు మొగుళ్ల రాజిరెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ బి.భూమయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రామరాజు , ప్రధాన కార్యదర్శి సిహెచ్ సురేష్‌బాబు ,కోశాధికారి టి.సురేష్ , ముఖ్య ఉపాధ్యక్షులు ఆర్.సీతయ్యలకు అనుబంధ పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ తమ యూనియన్‌లను బలోపేతం కోసం కృషి చేస్తూ కార్మికుల హక్కులు, ప్రయోజనాలను పరిరక్షించడం లక్ష్యంగా పోరాటాలు నిర్మించాలని కోరారు. జలమండలి కార్మికులు న్యాయమైన వేతనాలు, మెరుగైన పనిపరిస్థితులు ,కార్మికుల సామాజిక భద్రత వంటి అనేక సమస్యలతో సతమతమౌతున్నారని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈకార్యక్రమంలో యూనియన్ కార్యవర్గ సభ్యులు అర్జున్ వర్మ, బిఆర్ శ్రీనివాస్, ప్రవీణ్‌కుమార్, భాషయ్య, రఘునాథ్ , నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా కవితలు, పాటలు పూర్వ వైభవానికి ప్రతీకలు

-ప్రముఖ నర్తకీ, సిలికాన్ ఆంధ్ర ప్రొఫెసర్ డాక్టర్ వేలూరి సుమిత్ర



నృత్యకళాకారులను సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, అక్టోబరు 11 ప్రభాతవార్త:** అత్యంత ప్రాముఖ్యత కలిగిన కూచిపూడి నృత్య సంప్రదాయాన్ని చక్కని ఆహాభావాలు, పాదములు, హస్తములు, కనులతో నిర్వహించిన ప్రదర్శన అందరిని మంత్రముగ్దులను చేసింది. నర్తకీమణులు తమ ప్రదర్శనలు, వస్త్రధారణ, ఆభరణాలతో కార్యక్రమం అద్భుతంగా సాగింది. శుక్రవారం వైఎస్‌ఆర్.మూర్తి చారిటబుల్ ట్రస్ట్, శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం సంయుక్త ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ నర్తకీ, సిలికాన్ ఆంధ్ర ప్రొఫెసర్ డాక్టర్ వేలూరి సుమిత్ర మాట్లాడుతూ దసరా కవితలు, పాటలు మన పూర్వ వైభవాన్ని గుర్తు చేస్తున్నాయన్నారు. దసరా నవరాత్రులు అత్యంత వైభవోపేతంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించి ఎంతో గొప్పగా ఉందన్నారు. కూచిపూడి నృత్యకళాకారిణులు డాక్టర్ మనస్విని, ములుగు వర్ష, కావేరి చక్కని ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. నృత్య కళాకారిణులకు 'నాట్య శోభిత' బిరుదులతో ట్రస్ట్ సభ్యులు వైఎస్‌ఆర్.మూర్తి సత్కరించారు. వర్ధమాన కళాకారిణి శోభిత చక్కని నృత్యాలతో చూపరులను ఆకట్టుకున్నారు. 'నాట్యశిఖరాలను అందుకున్న వారిని అతిథులుగా వచ్చిన శ్రావ్య మృదుల, అరుణశ్రీనివాస్‌లు నృత్య, సంగీత, కవులకు ఉజ్వలభవిత ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కవులు శ్రీరామ్ కిషన్ తిరునురి, అన్నపూర్ణ, మంజుల, అనంత రామకృష్ణ, టి.సుబ్బలక్ష్మి, ప్రసాద్, రాణి, శ్రీలక్ష్మి, కాశిబాయి, సుభద్ర, వెంకటేశ్వర్లు తదితరులు తమ అమూల్యమైన కవితలను వినిపించారు. వై.కామేశ్వరి కార్యక్రమాన్ని పర్యవేక్షించగా కార్యక్రమంలో ఆలయం నిర్వహణాధికారి భానుప్రసాద్, వైఎస్‌ఆర్.మూర్తి, ఎన్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్ పూజలు



శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో అమ్మ వారిని దర్శించుకున్న రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్.

**బేగంపేట అక్టోబరు 11, ప్రభాతవార్త**

సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్ శుక్రవారం దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ సంప్రదాయాల ప్రకారం అనిల్‌కుమార్ యాదవ్ ను ఆలయానికి తోడ్కొని వెళ్లి పూజలు నిర్వహింపజేసారు. శ్రీమహిషాసుర మర్ధినీదేవి అలంకారంలో ఉన్న అమ్మ వారి వద్ద కూడా ఆయన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు వేణు మాధవ శర్మ వేద ఆశీర్వచనం అందించగా అర్చకులు రామ తీర్ధశర్మ అనిల్‌కుమార్‌తో పూజలు నిర్వహింపజేసారు. పూజల అనంతరం ఆయనకు తీర్థ, ప్రసాదాలను అందించారు.

# సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉంది

### -ప్రముఖ ప్రవచనకారులు సూర్యనారాయణ మూర్తి



శ్రీ దుర్గా మాత పూజ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ ప్రవచన కారులు సూర్యనారాయణ మూర్తి, రాకేష్ తివారి

**చార్మినార్, అక్టోబరు 11 ప్రభాతవార్త :**

సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించు కోవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రముఖ ప్రవచన కారుడు డాక్టర్.కాకునూరి సూర్యనారాయణ మూర్తి అన్నారు. శ్రీ దేవి శరన్నవ రాత్రి మహోత్సవాలలో భాగంగా శుక్రవారం సుల్తానా షాహి శ్రీ జగదాంబ మందిరంలో జరిగిన కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించి భావి తరాలు వారికి అందించ వలసిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఆలయ కమిటి చైర్మన్ రాకేష్ తివారి డాక్టర్ సూర్యనారాయణ మూర్తిని శాలువ కప్పి సన్మారించారు. 108 మహిళలచే సామూహిక కుంకు మార్చన, అన్న దానం కార్యక్రమాలు జరిగాయి. భక్తులు అమ్మ వారికి భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు.

## లలితాపరమేశ్వరి, రాజరాజేశ్వరి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

**చిక్కడపల్లి, అక్టోబరు 11 ప్రభాతవార్త:**



చండీహోమం నిర్వహించిన దృశ్యం

దేవిశరన్నవరాత్రోత్సవాల సందర్భంగా చిక్కడపల్లి శ్రీవారి ఆలయం వీధిలో నేతాజి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంట పం వద్ద అమ్మవారు శుక్రవారం లలితాపరమేశ్వరి, రాజరాజేశ్వరి అలంకారాలతో భక్తులకు దర్శనమిచ్చారు. ఆత్మబంధు, కల్యానందపీఠం పీఠాధ్యక్షులు బ్రహ్మశ్రీ ఆచార్య డాక్టర్ పులిగడ్డ హనుమంతరాయశర్మ వారి శిష్యబృందం నాగరాజుశర్మ, సాయినాథశర్మ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర తెలుగుదేశం ప్రార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ కార్పొరేటర్, పలుస బాల్‌రాజ్‌గౌడ్, కందూరి కృష్ణ, వందన రాజగోపాల్, వికాస్‌చంద్‌జైన్, వలభ్ జైన్, సజ్జన్‌జైన్, పి.హరీష్‌గుప్త, ఉదయ్‌కుమార్ గుప్త, అనీల్‌కుమార్, శరత్‌గుప్త, డి.చంద్రమోహన్‌గౌడ్, పి.శివకృష్ణ గౌడ్, టి.నగేశ్ తదితరులు పాల్గొన్నారు. మూలనక్షత్రం అమ్మవారి జన్మనక్షత్రం. మహాకాళి, మహాలక్ష్మి, మహాసరస్వతి శక్తి స్వరూపాలతో దుష్టసం హారం చేసిన తర్వాత దుర్గామాతను శరన్నవరాత్రి ఉత్సవాలలో మూలా నక్షత్రం రోజు వాగ్దేవతామూర్తి అయిన సరస్వతి రూపంలో దర్శనమిచ్చారు. కార్యక్రమానికి ముందు చండీ హోమాది కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు కాగా శనివారం అమ్మవారు మహి షాసురమరిణిదేవి అలంకారంతో దర్శనమిస్తారు.

## మహిషాసురమర్ధినిదేవి అలంకారంతో అమ్మవారు

### -పూజలు నిర్వహించిన కార్పొరేటర్ పావనీ వినయకుమార్



పూజలు నిర్వహిస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ దంపతులు

**చిక్కడపల్లి, అక్టోబరు 11 ప్రభాతవార్త:**

శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా శుక్రవారం మహిషాసురమర్ధినిదేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. అలయం ఈవో మాచర్ల దేవనాథం, ప్రధాన అర్చకులు బుగ్గాల క్ష్మీపతిశర్మ నేతృత్వంలో జరిగుతున్న ఈ ఉత్సవాలను పురస్కరించుకుని అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరణల చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహార్నవమి పురస్కరించుకుని నిర్వహించిన చండీహోమం కార్యక్రమంలో గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ పాల్గొన్నారు. విజయదశిమి సందర్భంగా నవదుర్గాదేవి దీవెనలతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని స్మరిస్తూ పూజలు నిర్వహించారు. కాగా శనివారం అమ్మవారు లలితాదేవి అలంకారంతో భక్తులకు దర్శనమిస్తారన్నారు. కార్యక్రమానికి ముందు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయం అర్చకులు కందాళ వెంకటాద్రి, ఆలయం సిబ్బంది, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్, నేతలు పి.నర్సింగరావు, ఆకుల సురేందర్ పాల్గొన్నారు.

## లాల్‌బజార్ మహంకాళి ఆలయంలో చండీ హోమం



లాల్‌బజార్ మహంకాలి దేవాలయంలో పూజలు చేస్తున్న మురళీ ముదిరాజ్ తదితరులు

**కంటోన్మెంట్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** దేవీ నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని గురువారం రాత్రి 7వ వార్డు లాల్‌బజార్‌లోని మహంకాలి దేవాలయంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మురళీ ముదిరాజ్ ఆధ్వర్యంలో చండీ హోమం పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ సత్యచంద్రారెడ్డి, స్థానిక నాయకులు మధు, రాజేంద్ర సింగ్, గజేందర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్



శ్రీదుర్గాదేవి అలంకారంలో ఉన్న అమ్మ వారిని దర్శించుకున్న కార్పోరేటర్ టి.మహేశ్వరి శ్రీహరి.

**బేగంపేట అక్టోబరు 11, ప్రభాతవార్త**

దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా బేగంపేట ప్రకాశం నగర్ శ్రీభూలక్ష్మీ అమ్మవారి దేవాలయంలో శ్రీదుర్గాదేవి అలంకారంలో ఉన్న అమ్మ వారిని బేగంపేట కార్పొరేటర్ టి.మహేశ్వరీ శ్రీహరి దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ దాత మరియూ నవరాత్రి ఉత్సవ నిర్వహకుడు విశాల్‌సుధామ్ కార్పోరేటర్ దంపతులతో పూజలు నిర్వహింపజేసి వారిని దుశ్శాలువాలు, పూల మాలలతో ఘనంగా సత్కరించారు. తీర్థ ప్రసాదాలను అందజేసారు. కార్పోరేటర్ టి.మహేశ్వరి శ్రీహరి మాట్లాడుతూ దసరాశరన్నవరాత్రి ఉత్సవాలలో అమ్మ వారిని దర్శించుకోవడం అదృష్టమన్నారు. అమ్మ వారు ప్రతి ఒక్కరినీ చల్లంగా కాచి కాపాడాలని కోరుకున్నారు.

